విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 204 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జనవరి 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|



## ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ



- కేంద్రమంత్రులతో వరుస భేటీలు
- అటవీభూముల బదలాయింపుపై బూపేంద్రయాదవ్‌తో ప్రస్తావన
- తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు,

**న్యూఢిల్లీ,**
ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను..వారితో చర్చించారు. ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ -మిగతా 3 లో



## డాకింగ్ ప్రక్రియ విజయవంతం

- డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా
- 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్
- 2040 నాటికి చంద్రమండలానికి మనుషులను పంపాలని యోచన

**హైదరాబాద్,**
ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో -మిగతా 3 లో



## నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి

- కత్తితో పొడిచిన దుండగుడు
- అనుమానాస్పద వ్యక్తి తచ్చాడుతుండగా అడ్డుకున్న సైఫ్
- తప్పించుకునే ప్రయత్నంలో కత్తితో దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- ప్రాణాపాయం లేదని ప్రకటించిన వైద్యులు

**ముంబై,**
బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడి సంచలనంగా మారింది. గురువారం తెల్లవారుజామున ముంబైలోని తన ఇంటి వద్ద ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేయడంతో అతడు తీవ్రంగా -మిగతా 3 లో

## లై డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ రెడ్డి సిద్ధమా

- ఏసీబీ అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారు
- తప్పు చేయలేదు..చేయబోను కూడా
- మరోమారు విచారణకు పిలిస్తే వస్తా
- ఇడి ఇచారణ అనంతరం మీడియాతో కేటీఆర్

**హైదరాబాద్,**
ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే.. తాజాగా ఈడీ అధికారులు తిప్పితిప్పి అడిగారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తప్పు చేయలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు.-మిగతా 3 లో






## 18న ఏపీకి అమిత్ షా రాక

రెండ్రోజుల పర్యటించనున్నట్లు వెల్లడి

**అమరావతి,**
ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 18వ తేదీన రాబోతున్నారని గురువారం బిజెపి ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా 18వ తేదీ రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరం -మిగతా 3 లో

## నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం

- ఒకే రోజు.. ఒకే షిఫ్టులో పరీక్షల నిర్వహణ
- పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటన





**న్యూఢిల్లీ,**
దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ పరీక్షలు నిర్వహణపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దేశమంతా ఒకే రోజు.. ఒకే షిఫ్టులో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. కేంద్ర విద్య, ఆరోగ్యశాఖల మధ్య సుదీర్ఘ సంప్రదింపుల -మిగతా 3 లో

## కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు

- ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం
- సుమారు 3985 కోట్ల ఖర్చుతో నిర్మాణం
- కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త
- 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినేట్ నిర్ణయం
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ,**
పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినేట్‌లో -మిగతా 3 లో



## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

12మంది మావోలు హతమైనట్లు ప్రకటన

**రాయపూర్,**
ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. నక్సల్స్ -మిగతా 3 లో

## నాకు సొంతంగా ఇల్లు, కారు లేదు

**-ఆస్తుల వివరాలు వెల్లడించిన కేజ్రీవాల్**



**ఢిల్లీ,**
ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూ ఢిల్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. తనకు సొంతంగా ఇల్లు, కారు లేదని కేజ్రీ ప్రకటించారు. తాను 14 క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. తనకు మొత్తం రూ.1.73 కోట్ల ఆస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రస్తుతం తన చేతిలో రూ.40,000 నగదు, తన భార్య సునీత కేజ్రీవాల్ చేతిలో రూ.32,000 నగదు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా తన భార్య సునీత మొత్తం ఆస్తుల విలువ రూ.2.5 కోట్లుగా పేర్కొన్నారు. అందులో రూ.25 లక్షల విలువైన 320 గ్రాముల బంగారంతోపాటు రూ.92 వేల విలువైన కేజీ వెంటి ఉన్నట్లు వెల్లడించారు. ఇక సునీతకు గురుగ్రామ్‌లో ఇల్లు, ఒక మారుతి సుజుకి బెలెనో (2017 మోడల్) కారు ఉన్నట్లు తెలిపారు. దంపతులిద్దరి ఆస్తుల విలువ రూ.4.23 కోట్లుగా ప్రకటించారు.


## ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్

**-సుప్రీంను ఆశ్రయించిన బీఆర్ఎస్**



న్యూఢిల్లీ,
బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.కారు గుర్తుపై గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే బిఆర్ఎస్ నేత హరీష్ రావు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. ఈ పిటిషన్ దాఖలు చేయడమే గాకుండా కెటిఆర్ విసయంలో లీగల్‌గా చర్చించేందుకే అని తెలుస్తోంది.

## అఫ్ఘాన్‌లో భూకంపం



**కాబూల్,**
ఆఫ్ఘనిస్తాన్‌లో గురువారం ఉదయం భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రత రిక్టర్‌స్కేల్‌పై 4.2గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. గురువారం తెల్లవారుజామున 2.52 గంటల సమయంలో ఈ భూకంపం సంభవించింది. వెడల్పు 36.65, పొడవు : 71.33, లోతు : 180 కి.మీ మేర భూమి కంపించిందని ఎన్‌సిఎస్ ఎక్స్ పోస్టులో పేర్కొంది. ఈ భూప్రకంపనల ధాటికి ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఃూగా, బుధవారం ఉదయం భూకంపం సంభవించింది. మళ్లీ వెంటనే గురువారం కూడా సంభవించిందని ఎన్‌సిఎస్ తెలిపింది.

## హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

**-మూసివేతకు ఎలాంటి బెదిరింపులు లేవు**
**-హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే**
**-గతంలో ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా**
**-సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్**




**న్యూఢిల్లీ,**
గతంలో ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగం దాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా ఈ సంస్థ సంచలన నిర్ణయం ప్రకటించింది. కంపెనీ కార్యలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. సంస్థ మూసివేత గురించి కొంతకాలంగా తన ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో చర్చించినట్లు చెప్పారు. అనేక చర్చల తర్వాత సంస్థను మూసివేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత వెనుక ఎలాంటి బెదిరింపులు, భయాలు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలూ లేవని స్పష్టం చేశారు. తమ ప్రణాళికలు, ఐడియాలు ముగియడంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు. 'హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే. సంస్థ స్థాపించినప్పుడు నన్ను నేను నిరూపించుకునేందుకు ఎంతో కష్టపడేవాడిని. అయితే ఇప్పుడు నేను కంఫర్ట్ జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. ఈ సంస్థ వల్ల ఎంతో సాహసం చేశాను. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా. అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా పనిచేశా. ఇదంతా నాకో ప్రేమ కథలా అనిపిస్తోంది. ఇకపై నా భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతాను' అని నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూప్‌పై 106 పేజీల రిపోర్టును రిలీజ్ చేసింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసింది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగినది విదితమే. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరుగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టినదీ తెలిసిందే.

**అకీఖా కార్యక్రమానికి షాద్‌నగర్‌లోని కంట్రీసైడ్ రిసార్ట్‌లో హాజరైన మొమిన్ రోషన్ జమీర్**



**పజా స్వేచ్ఛ ఎల్బీనగర్**
మొమిన్ రోషన్ జమీర్, అడ్వకేట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు సోషల్ మీడియా ఇన్‌చార్జ్, లీగల్ సెల్ (చట్టం, మానవ హక్కులు, మరియు ఆర్టీఐ విభాగం), తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, డాక్టర్ మొమిన్ జహీర్ అబ్బాస్ కుమారుడు మరియు మొమిన్ రోషన్ అలీ మనవడు అయిన మొమిన్ మహమ్మద్ రాయాన్ యొక్క పండంటి వేడుక (క్రేడిల్) మరియు అకీఖా కార్యక్రమానికి 15 జనవరి 2025 న షాద్‌నగర్‌లోని కంట్రీసైడ్ రిసార్ట్‌లో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మొమిన్ ఇస్మాయిల్ జాబీల్లా సాహెబ్, మొమిన్ అబ్దుల్లా, ఎమ్.ఎ. కరీమ్ సాహెబ్, మొమిన్ అజ్మతుల్ల్, అడ్వకేట్లు, మొమిన్ అలీ (మున్నా), మొమిన్ సలామ్ బాషా, అయాజ్ అహ్మద్, అబ్దుల్ ఖదీర్, మొమిన్ సర్ఫరాజ్ నవాజ్, మహమ్మద్ ఫిరోజ్, మొమిన్ తాహేర్, మొమిన్ సల్మాన్ మరియు మరికొందరు పాల్గొన్నారు.

## భారత్‌లో భారీగా పెరిగిన ఇంటర్నెట్ వాడకం

**-యూజర్ల సంఖ్య 90 కోట్లను దాటుతుందని అంచనా**



**న్యూఢిల్లీ,**
భారతదేశంలో రికార్డు స్థాయిలో ఇంటర్నెట్ యూజర్లు పెరుగుతున్నారు. 2025 నాటికి దేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 90 కోట్లను దాటుతుందని గురువారం ఒక నివేదిక వెల్లడించింది. డిజిటల్ కంటెంట్ కోసం దేశంలోని ప్రాంతీయ భాషల వినియోగం పెరుగుతుండటం ఇంటర్నెట్ యూజర్ల పెరుగుదలకు కారణంగా ఉందని చెప్పింది. ఇండియాలో 2024 నాటికి ఈ సంఖ్య 88.6 కోట్లకు చేరుకుంది. గత ఏడాదితో పోలిస్తే 8 శాతం బలమైన వృద్ధిని సూచిస్తుంది. ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ,మరియు కాంటార్ నివేదిక ప్రకారం, 488 మిలియన్ల వినియోగదారులతో గ్రామీణ భారతదేశం ఈ వృద్ధికి నాయకత్వం వహిస్తుంది. మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో గ్రామీణ వినియోగదారులు 55 శాతం వాటాని కలిగి ఉన్నారు. దాదాపుగా అందరు యూజర్లు, అంటే 98 శాతం మంది భారతీయ భాషల్లో కంటెంట్‌ని యాక్సెస్ చేశారు. తమిళం, తెలుగు, మలయాళం వంటి భాషల్లో విస్తృతమైన కంటెంట్ ఉండటం కారణంగా అత్యంత ప్రజాదరణ లభిస్తోంది.పట్టణ ఇంటర్నెట్ యూజర్లలో సగానికి పైగా అంటే, 57 శాతం మంది ప్రాంతీయ భాషల్లో కంటెంట్‌ని ఇష్టపడుతున్నారు. ఇది అన్ని ప్లాట్‌ఫారమ్స్‌లో స్థానిక భాష కంటెంట్‌కి పెరుగుతున్న డిమాండ్‌ని చూపిస్తోందని నివేదిక పేర్కొంది. గతేడాది నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గేమ్ ఛేంజర్‌గా మారింది. ప్రతీ 10 మంది ఇంటర్నెట్ యూజర్లలో 9 మంది ఏఐ ఎంబెడెడ్ కలిగిన యాప్స్‌ని వాడుతున్నారు. భారతదేశంలో జెండర్ గ్యాప్ కూడా తగ్గుతోందని, మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో 47 శాతం మంది మహిళలు ఉన్నారు. ఓటీటీ వీడియో, మ్యూజిక్ స్ట్రీమింగ్, ఆన్‌లైన్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా వినియోగం వంటి కార్యకలాపాలతో గ్రామీణ భారతం ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ వర్గాలు పట్టణ వినియోగదారుల్ని మించిపోయారు. 2023 మరియు 2024 మధ్య 54 శాతం పెరిగిన స్మార్ట్ టీవీలు మరియు స్మార్ట్ స్పీకర్లు వంటి సాంప్రదాయేతర పరికరాల స్వీకరణలో అర్బన్ ఇండియా ముందుంది. ఇదే సమయంలో పట్టణ, గ్రామీణ జనాభాలో ఇంటర్నెట్ యాక్సెస్ చేయడానికి మొబైల్ ఫోన్స్ అనేవి ప్రాథమిక మార్గంగా ఉన్నాయని నివేదిక పేర్కొంది.

# డాకింగ్ ప్రక్రియ విజయవంతం

(మొదటి తరువాయి)

ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

# నటుడి సైఫ్ అలీ ఖాన్‌పై దాడి

(మొదటి తరువాయి)

గాయపడ్డారని అధికారులు తెలిపారు. సైఫ్ అలీఖాన్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని తన ఇంట్లో 11వ అంతస్తులో నిద్రిస్తుండగా అనుమానాస్పద శబ్దాలు రావడంతో అతనికి మేలుకువ వచ్చింది. ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనానికి యత్నించగా సైఫ్ అతడిని పట్టుకోబోయాడు.. అయితే, ఆ దుండగుడు సైఫ్ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో జరిగింది. సైఫ్ నుండి తప్పించుకునేందుకు ఆ ఆగంతకుడు సైఫ్‌పై ఆరుసార్లు కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ దాడిలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కేకలు విన్న కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై హుటాహుటినా అతడిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బాంద్రా పోలీసులకు తెల్లవారుజామున 3 గంటలకు ఫిర్యాదు చేశారు. సైఫ్ అలీఖాన్‌ను బాంద్రా ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచారని, తెల్లవారుజామున 3.30 గంటలకు ఆయనను ఆసుపత్రికి తీసుకువచ్చారని లీలావతి హాస్పిటల్ సిఓఓ డాక్టర్ నీరాజ్ తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఆరు కత్తిపోట్లతో తీవ్రంగా గాయపడ్డారని..వాటిలో ఒకటి వెన్నెముకకు ప్రమాదకరంగా ఉందని తెలిపారు. న్యూరోసర్జన్ డాక్టర్ నితిన్ డాంగే, కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ లీనా జైన్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నిషా గాంధీ నేతృత్వంలోని వైద్యుల బృందం సైఫ్ అలీఖాన్‌కు 2.5 గంటల పాటు న్యూరో సర్జరీ చేసింది. సైఫ్ ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఆసుపత్రి సిబ్బంది ధృవీకరించింది. నటుడు ప్రస్తుతం కోలుకుంటున్నారని, వైద్యులు అతని పురోగతిని పర్యవేక్షిస్తున్నారని సైఫ్ అలీ ఖాన్ బృందం ప్రకటన చేసింది. బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఆగంతకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడని, దాడి జరిగిన సమయంలో కొందరు నటుడి కుటుంబ సభ్యులు కూడా ఇంట్లో ఉన్నారని పోలీసు అధికారి తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లో పనిచేస్తున్న ముగ్గురు అటెండర్లను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు కేసు దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు. నిందితుడి కోసం క్రైమ్ బ్రాంచ్ 7 బృందాలను ఏర్పాటు చేసింది. క్లూల కోసం ఓ బృందం సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తోంది. ముంబైలోని వివిధ ప్రాంతాలకు మూడు బృందాలు బయలుదేరాయి.నిందితుడి కోసం ముంబై నుంచి ఓ బృందం వెతుకుతుంది. గురువారం ఉదయం బాంద్రా (పశ్చిమ) లోని సైఫ్ ఇంటి బయట స్నిఫర్ డాగ్స్ కనిపించాయి. ముంబై పోలీసులు ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్ బృందం ఓ ప్రకటనలో 'మిస్టర్ సైఫ్ అలీఖాన్ నివాసంలో ఓ దుండగుడు చోరీకి ప్రయత్నించాడు. ఈ ఘటనలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీడియా, అభిమానులు

# కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు

(మొదటి తరువాయి)

తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌళిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం



తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)

అనంతరం చివరకు ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపింది. 'నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయం ప్రకారం.. నీట్ యూజీ పరీక్ష పెన్, పేపర్ పద్ధతిలో నిర్వహిస్తాం. ఒకేరోజు, ఒకే షిఫ్టులో ఈ పరీక్ష ఉంటుంది' అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారి వెల్లడించారు. దేశంలో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే పరీక్షగా నీట్ యూజీ నిలుస్తోంది. 2024లో 24లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. జేఈఈ మెయిన్ తరహాలోనే ఈసారి (2025) కూడా నీట్ యూజీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఎన్‌టీఏ భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ ఛైర్మన్‌గా నియమించిన నిపుణుల కమిటీ సైతం ఆన్‌లైన్ విధానం (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ – అ:ఘ)లో నీట్ నిర్వహించాలని సిఫారసు చేసింది. అయితే, తాజాగా కేంద్ర విద్య, ఆరోగ్యశాఖలు జరిపిన విస్తృత చర్చల్లో ఓఎంఆర్ పద్ధతికే మొగ్గుచూపుతూ నిర్ణయం తీసుకున్నారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ

(మొదటి తరువాయి)

చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు. దీనికి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలుస్తోంది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఇకపోతే పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం విదేశాల్లో పర్యటించనుంది. ముందుగా సింగపూర్‌కి వెళ్తారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన కోర్సులు, విధానాలపై అధ్యయనం చేస్తారు. తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకోనున్నారు. అలాగే సింగపూర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కి ఆ .. రివర్ ఫ్రంట్ అభివృద్ధి మోడల్‌ను అనుసరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.

## లై డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ రెడ్డి సిద్ధమా

(మొదటి తరువాయి)

'రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు. దర్యాప్తు సంస్థలు, విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థను గౌరవిస్తా. విచారణకు పూర్తిగా సహకరిస్తానని అన్నారు. నాకు ఒక విషయంలో ఇబ్బందిగా ఉంది. ఇవాళ ఉదయం పేపర్‌లో చూశా. ఫార్ములా ఈ–రేస్ కేసు విచారణకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఖర్చువుతుందని తెలిసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డికి ఒక మాట చెబుతున్నా. మీపై ఏసీబీ, ఈడీ కేసులున్నాయని.. నాపైనా పెట్టించారు. మీరు దొరికిపోయారు.. నేను నిజాయతీ గల వ్యక్తిని. కేసులన్నింటినీ ఎదుర్కొంటా. విచారణ పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయొద్దు. ఈ డబ్బుతో ఇంకొక 500 మంది రైతులకు రుణమాఫీ చేయొచ్చు. న్యాయమూర్తి, మీడియా ముందు లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రాష్ట్ర ప్రజలందరూ చూస్తుండగానే విచారణ జరగాలి. ఇలా చేస్తే నిజాలు బయటకు వస్తాయి. ప్రజాధనం కూడా వృథా కాదు. కక్ష సాధింపు విచారణ మంచిది కాదు. త్వరలోనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. మళ్లీ విచారణకు రావాలని ఈడీ అధికారులు చెప్పలేదు. పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని కేటీఆర్ తెలిపారు.

## 18న ఎపీకి అమిత్ షా రాక


(మొదటి తరువాయి)



విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ఆ రోజు రాత్రి ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అవుతారని.. అనంతరం విజయవాడలోని హోటల్లో బస చేయనున్నారు. 19వ తేదీన కృష్ణా జిల్లా, గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాంగణాలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)



ప్రతిచోటా ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప÷–లోజివ్ డివైజ్‌లను (ఐఈడీ) అమర్చారని, బీజాపూర్ నక్సల్స్ దాడి పిరికిపంద చర్య అని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ అన్నారు. ఇటీవల చాలా మంది ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు లొంగిపోయారు. అలా లొంగిపోయిన వారికి ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోంది. గతేడాది భారీగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఘటనల్లో అనేక మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఇక కొత్త సంవత్సరంలో ఇది భారీ ఎన్‌కౌంటర్‌గా చెప్పొచ్చు

## సంపాదకీయం

# కలవర పెడుతున్న కల్తీ ఆహారం !

భోజన ప్రియులు పెరిగారు. ఇంటివంటకన్నా బయట బిర్యానీలు, కరీలకు ప్రాముఖ్యం పెరిగింది. అలాగే కరీపాయింట్స్ పెరిగాయి. రుచికరమైన హోటళ్లు..అమ్మచేతి వంట అంటూ ప్రచారం సాగిస్తున్నాయి. కానీ ఇలాంటి అనేక హోటళ్లలో పరిశుభ్రత డొల్ల అని ఇటీవల అధికారుల వరుస దాడలతో బట్టబయలు అయ్యింది. పరిశుభ్రత, నాణ్యత అన్నవి పక్కకు పోయాయి. ప్రపంచవ్యాప్తంగా మాంసాహార ప్రియులే ఎక్కువగా ఉంటారు. శాఖాహారం కన్నా మాంసాహారాన్నే చాలా మంది ఇష్టంగా ఆరగిస్తుంటారు.ఆదివారం వచ్చిందంటే చాలు చికెన్ లేదా మటన్ తెచ్చుకోవాల్సిందే. అమ్మ లేదా భార్యతో రుచికరంగా వండించుకుని తినాల్సిందే. ఇటీవల కాలంలో హోటళ్లు విపరీతంగా పెరిగిపోయాయి. స్విగ్గీ, జొమాటో వంటి ఆన్ లైన్ ఎ÷-లాట్ ఫామ్స్ వచ్చిన తర్వాత ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. ఒక్క క్లిక్‌తో బిర్యానీ ఇంటి ముందుకే రావడంతో ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆర్డర్ పెట్టుకుని తినేస్తున్నారు. అయినా ఆదివారం రోజును అంతా ఎంతో ప్రత్యేకంగా భావిస్తారు. ఆ రోజు ఇంట్లో కచ్చితంగా నాన్ వెజ్ ఉడకాల్సిందే. లేదంటే ఏదో వెలితిగా అనిపిస్తుంటుంది. రోజు కచ్చితంగా నాన్ వెజ్ తినాల్సిందే అనే విధంగా పరిస్థితి తయారయ్యింది. ఇదే అదనుగా అనేకులు హోల్ బిజినెస్ రంగంలోకి దిగారు. రుచికరమైన, శుచికరమైన వంట అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ బొద్దింకలు, వెంట్రుకుల, మేకులు, జెర్రీలు ఇలా ఒకటేమిటి రకరకాల వస్తువులు , ప్రాణులు బిర్యానీల్లో దర్శనమిస్తున్నాయి. మాంసాహార ప్రియులకు ఆదివారం ప్రత్యేకమైన రోజు. చాలా దేశాల ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు స్థానిక చట్టాల ప్రకారం తమ ఉద్యోగులకు వారానికి ఓ రోజు ఇవ్వాల్సిన సెలవు దినాన్ని ఆదివారంగా ఎంచుకున్నారు. వారం మొత్తం కష్టపడి పని చేసిన ఉద్యోగులు తీవ్రమైన పని ఒత్తిడి, శరీర అలసటతో ఉంటారు. ఆ ఒక్కరోజు మాత్రం కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతుంటారు. అయితే మానవజాతి ఆవిర్భావం నుంచి నాన్ వెజ్ తినడానికే మనిషి ఎక్కువగా ఇష్టపడుతుంటాడు. అయితే ఆదివారం రోజున తమ కుటుంబసభ్యులతో కలిసి సరదాగా గడిసే సమయంలో మాంసాహారం ఉంటే ఇంక ఆ మజానే వేరుగా ఉంటుంది. అందుకే ఆదివారం రోజున చికెన్, మటన్, చేప వంటి మాంసాహారాలు తినేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. అలాగే పిల్లలు కూడా పాఠశాలలు, కళాశాలలకు వెళ్తూ వారం మొత్తం బిజీబిజీగా ఉంటారు. ఆ ఒక్కరోజే ఇంటి వద్ద ఉంటారు. అందుకే ఈ రోజున నాన్ వెజ్ తినేందుకు ఎక్కువగా మంది మొగ్గు చూపుతుంటారు. ఈ క్రమంలో ఆదివారాలు హోటళ్లకు గిరాకీ పెరుగుతోంది. సంప్రదాయమే కాలక్రమేనా సంస్కృతిగా మారి పోయింది. ఆదివారం మాంసాహారం తినని కుటుంబం అంటూ ఉండదు. దాదాపు ప్రతిఒక్కరూ ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నట్లు ఆదివారాన్ని ప్రత్యేకంగా చూస్తారు. ఆ రోజు నాన్ వెజ్ తీసుకురాకపోతే పిల్లలు పెద్ద యుద్ధమే చేస్తుంటారు. దీంతో ఆదివారం నాన్ వెజ్ తినడం తప్పని సరిగా మారిపోయింది. అందుకే ఆదివారం నాడు చికెన్, మటన్ షాపుల ముందు ప్రజలు పెద్దఎత్తున బారులు తీరుతుంటారు. అదేరీతిలో హోటళ్లు కూడా కిక్కిరిసి పోతున్నాయి. ముందే ఆర్డర్ ఇవ్వడం, రిజర్వ్ చేసుకోవడం తప్పనిసరిగా మారింది. అయితే ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న హోటళ్లు కూడా శుచి, శుభ్రత, నాణ్యత విషయంలో డొల్ల అని తేలింది. వారి కిచెన్‌లను పరిశీలించినప్పుడు పాచిపోయిన, కాలం చెల్లిన పదార్థాలు దర్శనం ఇస్తున్నాయి. హోటళ్లు, ఫుట్‌పాత్‌లపై నోరూరించే, ఘుమ ఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉంటున్నాయి. కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీ మళ్లీ నూనెలో వేయించి,వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగు చూశాయి. నాసిరకం నూనెలు, అనుమతి లేని రంగులను మితిమీరి వాడుతున్నారు. కల్తీ ఆహారం వల్ల అతిసారం నుంచి క్యాన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరి స్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10 కోట్ల మంది వివిధ వ్యాధులతో బాధ పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. వంట నూనెల నియంత్రణ చట్టం-1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం-1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం-1992 వంటివి క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడంలేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థాలు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కఠిన శిక్షలను నిర్దేశిరచింది. ఆహార, పానీయాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళు,, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం నాసిరకం ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ సమక్షంలో నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయట పడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేళ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. ఇన్ని శిక్షలున్నా కల్తీ నిరా ఘాటంగా జరిగిపోతూనే వుంది. కల్తీ ఆహారానికి సంబంధించి ప్రభుత్వాలు కదలాలి. నిఘా పెరగాలి. తనిఖీ నిరంతరం కొనసాగాలి. కల్తీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రజలలో సైతం చైతన్యం పెరగాలి. అప్పుడే ఈ కల్తీకి క్లెెం వేయగలం అని గుర్తించాలి. అందుకే భోజన ప్రియులు ఇవన్నీ గుర్తించి తినడం

# ఇంతన్నాడంతన్నాడే ట్రంప్!

అధికారానికి వచ్చిన 24గంటల్లోనే ఉక్రెయిన్ సమస్యను పరిష్కరిస్తా'నన్నాడు డోనాల్డ్ ట్రంప్, కావాలంటే దానికంటే ముందే కూడా చేస్తానని కూడా సెలవిచ్చాడు. ఒక్కరోజులో కాదులే గానీ కనీసం వందరోజులు పడుతుందన్నాడు ఉక్రెయిన్ రాయబారిగా ట్రంప్ ఎంచుకున్న కెయిత్ కెలోగ్. వంద రోజులా? చెప్పటానికి బాగానే ఉంటుంది గానీ, అంత తేలిగ్గా ఎలా కుదురుతుంది? కొన్ని నెలలు, అంతకంటే ఎక్కువ కాలమే పట్టవచ్చునని ట్రంప్ సలహాదారులు చెప్పినట్లు రాయిటర్స్ తాజా కథనం.ఈ తీరు చూసినపుడు 'ఇంతన్నాడంతన్నాడే గంగరాజు నన్నొగ్గేసెల్పోనాడే గంగరాజు' అన్నట్టుగా ఉక్రెయిన్ పరిస్థితి తయారైనట్లు కనిపిస్తోంది. ఎన్నికలకు ముందు ఎన్నో కబుర్లు వల్లించిన పెద్దమనిషి నోట ఫలితాలు వెలువడిన మరుసటి రోజు నుంచే మాటలో తేడా వచ్చింది. అప్పు రేపు అని గోడమీద రాసినట్లుగా " పరిష్కరిస్తా" అని మాత్రమే మాట్లాడుతున్నాడు. గాజాలో దాడులకు స్వస్తి పలకటం కంటే ఉక్రెయిన్ పోరు ముగించటం కష్టంగా కనిపిస్తోందని ఒక సందర్భంగా చెప్పాడు. ఎప్పటికెయ్యది అప్పటికా మాటలాడి తప్పించుకు తిరుగువాడు ట్రంప్.పైకి ఎన్ని బింకాలను ప్రదర్శించినా ఏదో విధంగా రాజీచేసి పరువు దక్కించమని పశ్చిమ దేశాలను జెలెన్‌స్కీ వేడుకుంటున్నాడన్నది స్పష్టం. ఉక్రెయిన్ మీద రష్యా ప్రారంభించిన సైనిక చర్య గురువారం నాడు 1,057వ రోజులోకి ప్రవేశించింది. బుధవారం నాడు రష్యా ప్రయోగించిన 40 క్షిపణులు, 70డ్రోన్ దాడులతో ఉక్రెయిన్ గ్యాస్ మౌలిక సదుపాయాలతో సహా విద్యుత్ సర ఫరా వ్యవస్థ చిన్నాభిన్నమైందని వార్తలు. అయితే ముందు జాగ్రత్త చర్యగా తామే అనేక ప్రాంతాల్లో కోతలు విధించినట్లు జెలెన్‌స్కీ యంత్రాంగం చెప్పుకుంది.




తమ భద్రతకు పనామా కాలువను, గ్రీన్‌లాండ్ ప్రాంతాన్ని అప్పగించాలని, కెనడాను విలీనం చేయాలని డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను రష్యా తనకు అనువుగా మలుచుకొంటోంది. రాజీ కుదిరితే స్వాధీనం చేసుకున్న ఉక్రెయిన్ ప్రాంతాలను అప్పగిస్తారా? అన్న ప్రశ్నకు అసలు దాని గురించి చర్చలకు కూడా ఆస్కారం లేదని పుతిన్ సహాయకుడు నికోలారు పత్రుషెవ్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పాడు. ట్రంప్ కొన్ని ప్రాంతాలు కావాలని కోరుకుంటున్నట్లే తమకూ ఉక్రెయిన్లో కొంత ప్రాంతం అవసరమే కదా అన్నట్లుగా పోలిక తెచ్చాడు. తమ దేశ భద్రతకు హామీగా నాటోలో ఉక్రెయిన్‌ను చేర్చుకో కూడదన్న వినతిని పెడచెవిన పెట్టిన తరువాతే రష్యా 2022 ఫిబ్రవరి 24 నుంచి మిలిటరీ చర్య జరుపుతున్నది. ట్రంప్ ప్రకటన తరువాత దానికి మరింత బలం చేకూరుతున్నది. అమెరికా తన అవసరాలకు అనుగుణంగా ప్రపంచ పటాన్ని తిరిగి గీస్తున్నది, అందులో భాగంగానే అనేక దేశాల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నదని పత్రుషెవ్ చెప్పాడు.ఉక్రెయిన్, ఐరోపా యూనియన్‌తో నిమిత్తం లేకుండా ముందుగా అమెరికా-రష్యాలు ఒక ఒప్పందానికి రావాలని అన్నాడు.చర్చలకు ప్రత్యేక పరిస్థితులేమీ అవసరం లేదని పుతిన్ ప్రతినిధి పెష్కోవ్ చెప్పాడు.దీని అర్థం సైనిక చర్యను తాత్కాలికంగా కూడా నిలిపివేసేది లేదని చెప్పటమే.

డోనాల్డ్ ట్రంప్ ఒక రాజకీయవేత్తగా ఓట్ల కోసం లేదా స్వభావసిద్ధంగానే వదరుబోతు కావచ్చు,కానీ అమెరికా పాలకవర్గ ప్రయోజనాలకు అనుగుణంగానే అంతిమంగా వ్యవహరిస్తాడు. 'నువ్వొకందుకు పోస్తే నేనొకందుకు తాగా' అన్నట్లుగా పుతిన్ ఉన్నాడు. ట్రంప్‌తో చర్చలకు తాము సముఖమే గానీ ఆయన సలహాదారులు ముందుకు తెచ్చిన ప్రతిపాదనలు కొన్ని కుదిరేవి కాదని రష్యా చెబుతున్నది. సంక్షోభ ముగింపు కొన్ని నెలలు పట్టవచ్చన్న సలహాదారుల వ్యాఖ్యలపై మాస్కో మౌనం పాటించింది. యుద్ధం కొనసాగిన కొద్దీ ప్రజల సొమ్ము ఖర్చు చేయాల్సి వస్తోందనే మనో భావాలను ట్రంప్ రెచ్చగొట్టవచ్చు, దాని వలలో కొందరు పడవచ్చు గానీ సంక్షోభం ఎంత దీర్ఘకాలం కొనసాగితే అమెరికా ఆయుధ పరిశ్రమలకు లాభాలు, కొంత మందికి ఉపాధి, రష్యా ఇంధన మార్కెట్‌ను అమెరికా కంపెనీలు ఆక్రమించి లాభాలు పిండుకుంటాయి. అందుకనే ఏదో ఒకసాకు చూపి ట్రంప్ కూడా జో బైడెన్ బూట్లలో కాళ్లు దూర్చి నడిచేందుకే చూస్తాడు. ఐరోపాలోని అగ్రరాజ్యాలకు రష్యా బలహీనం కావటం అవసరం. అందుకే ఈ సంక్షోభం ఇప్పట్లో ముగిసేది కాదని భావిస్తున్నారు.నాటో కూటమి దేశాల ఉద్దేశ్యాలను గ్రహించి కావచ్చు, తొలి రోజుల మాదిరి రష్యా ఇప్పుడు దూకుడుగా ముందుకు పోవటం లేదు, నిదానంగా అడుగులు వేస్తున్నది. అమెరికా, ఇతర పశ్చిమ దేశాల చెలగాటం మనవంటి తృతీయ ప్రపంచ సమాజాలకు ప్రాణసంకటంగా మారుతోంది.

# భారత్‌లో రాయబారం అపురూప గౌరవం'

భారత్‌కు నేను మొట్టమొదట నా కౌమార వయసులో వచ్చాను. ఈ అద్భుత దేశం నా హృదయాన్ని ఎలా చూరగొననున్నదనే విషయమై అప్పుడు నాకు ఎలాంటి భావన లేదు. భారత్‌కు అమెరికా రాయబారిగా నా దౌత్య బాధ్యతలను ముగించనున్న ఈ సమయంలో నా మనసు ఈ దేశం పట్ల కృతజ్ఞతా భావంతో నిండి ఉన్నది. ఎందుకంటే భారత్ నాకు ఎన్నో సమున్నత సత్యాలను నేర్పింది. అంతే కాదు, భారత్, అమెరికాలు కలసికట్టుగా ముందుకు సాగితే మన ఉభయ దేశాలకూ, మన ధరిత్రికి సుస్థిర శాంతి, సదా సమృద్ధ ఐశ్వర్యమూ సమకూరుతాయనే ఆశాభావమూ నాకు అపారంగా ఉన్నది అమెరికా రాయబారిగా ఈ అపురూప దేశం నాలుగు దిశలా ప్రయాణించాను. నిరంతర సందడితో ఉండే ముంబై వీథుల నుంచి కోల్‌కతా సాంస్కృతిక కేంద్రాల దాకా, హిమాలయ పర్వతాలు మొదలయ్యే ప్రాంతాలు, అరుణాచల్ ప్రదేశ్ నుంచి దక్షిణాగ్రాన ఉన్న కన్యాకుమారి దాకా నేను పర్యటించాను. ఈ సువిశాల దేశంలో నా పర్యటనలు, సందర్శనలలో ఈ పురానవ జాతి నుంచి ఎంతో నేర్చుకున్నాను. ముఖ్యంగా అమెరికా, భారత్ కలసికట్టుగా ముందుకు సాగితే ఉభయ దేశాలూ సమస్త జీవన రంగాలలో మరింత మెరుగ్గా ఉండడమే కాకుండా ఈ ధరాతలంపై ఉన్న సకల సమాజాల జీవన స్థితిగతులను భవ్యంగా మార్చగలగడం సాధ్యమవుతుందనే వాస్తవాన్ని గుర్తించాను. ఆ అవగాహన నాలో ప్రగాఢంగా నెలకొంది. అంకెలు ఈ వాస్తవాన్ని స్పష్టం చేస్తున్నాయి : ఇంచుమించు 20,000 కోట్ల డాలర్ల విలువైన ద్వైపాక్షిక వాణిజ్యంతో అమెరికా భారతదేశ అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్నదిబీ అమెరికాలో మూడు లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నారు (అమెరికా విశ్వవిద్యాలయాలలోని విదేశీ విద్యార్థులలో భారతీయులే అత్యధికం)బీ వరుసగా రెండో సంవత్సరం భారతీయులకు పది లక్షలకు పైగా వలసేతర వీసాలు జారీ చేయడం జరిగిందిబీ వాతావరణ మార్పు నుంచి మన ధరిత్రిని రక్షించుకోవడానికి దాదాపు 1000 కోట్ల డాలర్ల




మేరకు వ్యయపరచడం జరిగిందిబీ ఆరోగ్య భద్రతకు సంబంధించి కలసికట్టుగా 90కి పైగా కొత్త ఔషధాల రూపకల్పన, ఉత్పత్తి ద్వారా ఇంచుమించు ఐదు కోట్ల మంది భారతీయులు లబ్ధి పొందారు. ఈ అంకెలు ఆశ్చర్యకరంగా ఉన్నప్పటికీ మన అసాధారణ స్నేహ సంబంధాల గాథను అవి సంపూర్ణంగా చెప్పేవి ఎంత మాత్రం కావు. అమెరికా రాయబారిగా భారత్‌కు వచ్చినప్పుడు మన ఉభయ దేశాలు కలసికట్టుగా కృషి చేస్తున్న వివిధ రంగాల విస్తృతి, దాని ప్రాధాన్యం నన్ను అబ్బురపరిచింది. నవీన సాంకేతికతల నుంచి వాణిజ్యం దాకా, మహిళా సాధికారిత నుంచి ఆరోగ్యభద్రత దాకా, ఇండో పసిఫిక్ తీరస్థ దేశాల భద్రత, మహా సాగరాల అగాథాలలో అన్వేషణల నుంచి అంతరిక్షంలో పరిశోధనల దాకా .. ఇంకా ఎన్నో రంగాలలో మనం పరస్పరం సహాయ సహకారాలు అందించుకుంటున్నాం. నేను ఊహించిన దాని కంటే అతి విస్తృతంగా భారత్%-%అమెరికా సంయుక్త కృషి జరుగుతోంది. మన సంబంధాలలోని నాలుగు కీలక అంశాల%-% శాంతి, సంపద సృష్టి, ధరిత్రి శ్రేయస్సు, ప్రజల అభ్యున్నతి%-% లో సంయుక్త కృషి మరింత మెరుగైన ప్రపంచాన్ని, ఉజ్వల భవిష్యత్తును ఎలా నిర్మిస్తుందో నేను ప్రత్యక్షంగా చూశాను. భారత్‌లో నేను తొలుత అధికారికంగా పర్యటించిన అహ్మదాబాద్‌లో ఆ విశిష్ట కృషి సాధిస్తున్న సమున్నత ఫలితాలను చూశాను. ఆ నగరంలో మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న 'సేవ' అనే స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు, నాయకురాళ్లను కలుసుకున్నాను. వారి గాథలు వాతావరణ సంక్షోభం నుంచి ప్రపంచాన్ని పరిరక్షించేందుకు తక్షణ, అంతర్జాతీయ కార్యాచరణ అవసరమనే సత్యాన్ని స్పష్టం చేస్తున్నాయి. పూణేలోని సీరమ్ ఇనిస్టిట్యూట్‌లో మలేరియా వ్యాక్సిన్ ఉత్పత్తి కార్యకలాపాలను చూశాను, భారతీయ ఔషధ ఉత్పత్తిదారు, అమెరికాలోని జీవ సాంకేతికత కంపెనీ, బ్రిటన్ లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం సమష్టి కృషి ఫలితంగా ఆ వ్యాక్సిన్ ఉత్పత్తి అవుతోంది. మధ్య ఆఫ్రికా దేశం నొక దానికి ఎగుమతి చేయడానికై ఆ వ్యాక్సిన్ల పెట్టెలను ట్రక్కులలో ఎక్కించడాన్ని కూడా నేను చూశాను. వివిధ సదస్సులలో ఉత్సాహపూరితులైన భారతీయ వ్యాపార, పారిశ్రామికవేత్తల ప్రతినిధి బృందాలను కలుసుకున్నాను. అమెరికాలో వందల కోట్ల డాలర్ల మేరకు పెట్టుబడులు పెట్టేందుకు భారతీయ ప్రతినిధి బృందం ఒకటి అమెరికన్ కంపెనీలతో ఒక ఒప్పందానికి రావడం ఎంతైనా ముదావహమైన విషయం. అమెరికా%-% భారత పౌర విమానయాన రంగ శిఖరాగ్ర సదస్సులో ప్రైవేట్ పౌర విమానయాన సంస్థల నిర్వాహకులను కలుసుకున్నాను.

# రెవెన్యూ రికార్డుల ఆధారంగా రైతు భరోసా..



**రెవెన్యూ రికార్డుల ఆధారంగా రైతు భరోసా**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 2000 కోట్లు, రైతు భరోసా కు 19 వేల కోట్లు చొప్పున ఖర్చు చేసుకుంటూ ముందుకు పోతామన్నారు. ఈ నాలుగు కొత్త పథకాల అమల్లో ఎక్కడ ఎవరికి సందేహాలు అవసరం లేదన్నారు. లబ్ధిదారుల ఎంపిక, అమలుకు విధి విధానాలు లోతుగా చర్చించిన తర్వాతే రాష్ట్ర క్యాబినెట్ ప్రకటన చేసిందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నిటినీకి పరిమితి లేకుండా ఎకరాకు సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తామన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా, వ్యవసాయ శాఖ రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు తీసుకున్న కుటుంబం కనీసం 20 రోజులు పని చేసి ఉండి సెంటు భూమి కూడా లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సైతం పూర్తిగా అర్హులనే ఎంపిక చేస్తామని అన్నారు. ఈ నెల నుంచి అమలు చేయబోయే నాలుగు కొత్త పథకాలకు గ్రామ సభలు ఏర్పాటు చేసి అందరికీ తెలిసే విధంగా పథకాలు అందజేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

**-పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలది కీలకపాత్ర**

గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక, ఖరారు జరుగుతుందని, గ్రామసభల్లోని అర్హులైన వారికి పథకాల అనుమతి పత్రాలు అధికారులు, ప్రజా ప్రతినిధులు అందజేస్తారని తెలిపారు. ప్రభుత్వ జీవో ప్రకారం సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయా లేదా అనేది ఇందిరమ్మ కమిటీలు పర్యవేక్షిస్తాయన్నారు. సంక్షేమ పథకాల అమలులో వీరు కీలకమని డిప్యూటీ సీఎం తెలిపారు. లబ్ధిదారుల గుర్తింపు, అర్హుల జాబితా అన్నీ కూడా జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదం ఉండాల్సిందే అని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల పేర్లు, వారు పొందిన నగదు మొత్తాన్ని అందరికీ కనిపించేలా పెద్ద అక్షరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, మొత్తం మూడు పథకాలకు సంబంధించి మూడు ఫ్లెక్సీలు, విడివిడిగా పెద్దగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకాల అమలులో కలెక్టర్లకు ఎలాంటి సందేహాలు ఎదురైనా జిల్లా ఇన్చార్జి మంత్రితో మాట్లాడి నివృత్తి చేసుకోవాలని సూచించారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## - డిప్యూటీ సీఎం కీలక వ్యాఖ్యలు

**పజా స్వేచ్ఛ ఎల్బీనగర్**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ సంక్రాంతి గొప్ప పండుగలా చరిత్రలో నిలిచిపోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.


సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన నాలుగు కొత్త సంక్షేమ పథకాల అమలు సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ఈ సంక్రాంతి నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి నాలుగు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెస్తుందన్నారు. ఈ నాలుగు పథకాల అమలుకు సుమారు 40 నుంచి 45 వేల కోట్ల అధిక భారం పడుతుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ముందుకు వెళు

# రాష్ట్రంలో తొలి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం.. ఆ హోం టూర్ ఎలా ఉందో చూద్దాం రండి..!




**పజా స్వేచ్ఛ ఎల్బీనగర్**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా..అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది..ఈ నెల 26 నుంచి ఈ పథకం ప్రారంభం కానుంది..అందులో భాగంగా మోడల్ హౌజ్ లు నిర్మాణం చేపట్టింది..రాష్ట్రంలోనే మొదటి ఇందిరమ్మ మోడల్ హౌజ్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.. ఖమ్మం జిల్లా కూసుమంచి లో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు..తెలంగాణా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాలను చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలో నే కూసుమంచిలో మొట్ట మొదటిగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేశారు. డిసెంబర్ 13 న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ నమూనా ఇంటికిభూమి పూజ చేశారు.72 గజాల్లో 400 %ాఖీ% లో ఇందిరమ్మ నమూనా ఇంటిని నిర్మించారు. ఈఇంటిని బెడ్ రూం, హాల్, కిచెన్ అటాచ్డ్ బాత్ రూం తో నిర్మించారు. జనవరి 26 నుంచి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనుంది..అర్హులను సర్వే ద్వారా గుర్తించి ఇవ్వనుంది..మొదటి ఏడాది 4.50 లక్షల ఇళు ్ల..నాల్గు సంవత్సరాల్లో 20 లక్షల ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది.. శర వేగంగా లబ్ధిదారుల ఎంపిక జరిగి..అర్హులకు అందజేయనుంది.. హౌజింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సొంత నియోజక వర్గంలో వ ు ు ం ద ు గా మోడల్ హౌజ్ పూర్తి చేసుకుంది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# మకర సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్‌లో మెట్రో రైలు గాలిపటం



**పజా స్వేచ్ఛ ఎల్బీనగర్**

ఈ ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హైదరాబాద్ నగరంలో భోగి రోజు కైట్ ఫెస్టివల్ ఘనంగా సాగింది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌడ్స్‌లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ ఫెస్టివల్‌లో నగర వాసులు భారీగా పాల్గొని సందడి చేశారు..చిత్ర,విచిత్ర రూపాల్లో తయారు చేసిన గాలి పటాలను ఎగురవేశారు. అయితే మెట్రో రైలు పతంగి మాత్రం అందరినీ ఆకర్షించింది. అనుకోనుండా చూసిన చూపరులకు నిజమైన మెట్రో రైలు గాల్లో ఉంది ఏంటని ఆశ్చర్యం కలిగించింది. దీంతో వావ్..వాటే కైట్ అంటూ కితాబులిచ్చారు. మరోవైపు వివిధ రూపాల్లోని పతంగులు సైతం చూపరులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు సైతం పతంగులకు ఎగరవేయడం చాలా ముచ్చటగా అనిపించింది. స్పైడర్ మేన్,స్నేక్స్,హల్క్స్, ఈగల్స్ రూపంలో ఉన్న పతంగులు సైతం కనువిందు చేశాయి. ఈ ఫెస్టివల్ మంగళ, బుధవారాల్లోనూ జరగనుంది. నగర వాసులు ఈ రెండు రోజులు కూడా పతంగుల పండగలో ఫుల్ ఎంజాయ్ చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు...



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# ఇన్ని చెల్లిష్తున్నా???
# ఇంకా నేను ఇన్కమ్ టాక్స్ కట్టాలా???

పజా స్వేచ్ఛ ఎల్బీనగర్

నేను 30 రోజులు పనిచేశాను. జీతం ఇచ్చారు!
జీతం ఇచ్చారు., ఆదాయపు పన్ను అన్నారు.
ఇచ్చాను.
ప్రొఫెషనల్ ట్యాక్స్ అన్నారు,
ఇచ్చాను
మొబైల్ కొనుగోలు పై పన్ను అన్నారు!
ఇచ్చాను!
రీఛార్జ్ చేశా పన్ను ఇచ్చా!
డేటా పన్ను ఇచ్చా!
విద్యుత్తు పన్ను ఇచ్చా!
ఇంటి పన్ను ఇచ్చా!
టీవీ బిల్లు పై పన్ను!
పిల్లల ఫీజుల పై పన్ను!
అన్నీ ఇచ్చాను!
కారుకి పన్ను అన్నారు!
ఇచ్చాను!
పెట్రోలు పై పన్ను అన్నారు!
చెల్లించా!
'సేవ' అన్నారు!
పన్ను ఇచ్చాను!
రోడ్డుపై పన్ను అన్నారు!
ఇచ్చాను!
'టోల్ పై' పన్ను! ఇచ్చాను!
ఆపై లైసెన్స్ మేడ్ 'ట్యాక్స్' వచ్చింది!
ఇచ్చాను!
కిక్కురుమనకుండా అన్నీ ఇచ్చాను!
తప్పు చేస్తే పన్ను! చెల్లించా!
రెస్టారెంట్‌లో తిన్నా! పన్ను చెల్లించా!
పార్కింగ్ పన్ను చెల్లించా!
నీరు తీసుకున్నా! పన్ను చెల్లించా!
ఇంట్లో కసువు బయట వేసేందుకు పన్ను చెల్లించా!
టాయ్లెట్ నుండి వేస్ట్ %ంవఘ్నుస్త్రవ% అన్నారు!
దానికి పన్ను చెల్లించా!
తినేందుకని కార్డుమీద సామానులు కొనుక్కున్నా!
పన్ను చెల్లించా!
రేషన్ కొనుగోలు చేశా! పన్ను చెల్లించా!
బట్టలు కొనుగోలు చేశా! పన్ను చెల్లించా!
పుస్తకాలు తీసుకున్నా! పన్ను ఇచ్చా!
మరుగుదొడ్డికి వెళ్లా! పన్ను చెల్లించా!
మందులు తీసుకున్నా! పన్ను చెల్లించా!
గ్యాస్ ఇచ్చారు! పన్ను చెల్లించా!

వందల కొద్దీ వస్తువులు తీసుకుని పన్ను కట్టి, ఫీజులు, బిల్లులు, వడ్డీలు కట్టి, ఎక్కడో ఫైన్లు, లంచాల పేరుతో డబ్బులు చెల్లించి, పొరపాటున ఏ డ్రామా నో ఆడి, ఇంతా అంతా 'ఆదా' చేసి మరీ మీకు పన్ను కట్టా!

కానీ ఆ జీతం నుండి ఎన్నిసార్లు పన్ను చెల్లించాలి?
ఎవరయినా జవాబు చెప్తారా?

మేము జీవితాంతం పని చేసి, పన్నులు కట్టిన తర్వాతకూడా!

మాకు సామాజిక భద్రత లేదు. ఉచిత వైద్య సౌకర్యం లేదు, అధ్వాన్నమైన రోడ్లు, వీధి దీపాలు వెలగవు, గాలి కాలుష్యం, నీరు కాలుష్యం, పండ్లు, కూరగాయలు, ఇలా అన్నీ విషపూరితమైనవి, ఆసుపత్రుల చికిత్సలు అందనంత ఖరీదైనవి, ముసలి వాడినయేంతవరకు పన్ను కట్టి పన్ను మీదపన్నులు కట్టి చేసిన సర్వీసు లో ఆదా చేసుకుని పింఛను తీసుకుంటే దానిమీద కూడా పన్ను అన్నారు! అది కడ్తున్నా!

నా శవాన్ని తగలబెట్టేందుకూ పన్నా?

ప్రతి సంవత్సరం పెరిగే ద్రవ్యోల్బణం కూడా మమ్మల్ని దెబ్బతీస్తుంది, అకస్మాత్తుగా వచ్చే ఖర్చులు, ప్రమాదవశాత్తు ఊహించని విపత్తులు, వాటిల్లో ప్రతిచోటా కూడా మీకు పన్నులు! మాకు అప్పులు!

కానీ!!!

ఈ డబ్బులన్నీ ఎక్కడికి పోతున్నాయి?

అవినీతిలోకి, ఎన్నికల్లోకి, ఉచితాలకి, ధనవంతుల సబ్సిడీల్లోకి, మాల్యా లాంటివారు దోచుకొని పారిపోవటానికి, ధనికుల ప్రకటించే మోసపూరిత 'దివాలాలు పూడ్చటానికి, స్విస్ బ్యాంకుల్లోకి, నాయకుల బంగ్లాలు, కార్లు, జీతాలు సౌకర్యాలకి, ఎమ్మెల్యేలను కొనడంలోకి, మాకు కథలు చెప్పి జండూ బామ్ రాయడానికి ఖర్చు పెట్టారు.

ఇప్పటికైనా చెప్పండి, దొంగ ఎవరో?

మనమంతా కూడా ఈ దేశస్థులమే! అయినాసరే, ఎంతకాలం అయినా ఇలాగే జీవితాన్ని కొనసాగిస్తాము. కదా!

ఇది ఒక సామాన్యుడిగా నా ఆవేదన. ??.

ప్రపంచవ్యాప్తంగా %+ూ% వసూలు చేస్తున్న 175 దేశాలలో 28% %+ూ% స్లాబ్ ఉన్న ఏకైక దేశం మన దేశమే!

ఇంత భయంకరంగా పన్ను వసూలు చేస్తున్నప్పటికీ దేశ చరిత్రలో ఎన్నడూ లేనంత అప్పు దేనికి చేసినట్లు???

హెల్త్ ఇన్సూరెన్స్ మీద 18%
లైఫ్ ఇన్సూరెన్స్ మీద 18%
మెడిసిన్ మీద 12%
మెడికల్ సర్వీస్ మీద 12%
బహిష్టు సమయంలో మహిళలు ఉపయోగించే సానిటరీ ప్యాడ్స్ మీద 12%
బట్టల మీద 12%
చెప్పులు మీద 12%
పాప్కార్న్ మీద 18 %
పాతకారుల అమ్మకం మీద 18%
ఉద్యోగ రుసుము మీద 18 %
పాల మీద 5%
పెరుగు మీద 5%
పన్నీర్ మీద 5%
బంగారు కొనుగోలు మీద 3%
ఎలక్ట్రానిక్ అండ్ ఎలక్ట్రిక్ మీద 28%
మోటార్ వెహికల్స్, కార్స్ అండ్ బైక్స్ మీద 28%
స్టీల్ మీద 18%
ఐరన్ మీద 18%
సిమెంట్ మీద 28%
ఫ్లోరింగ్ టైల్స్ మీద 5%
వాల్ టైల్స్ మీద 28%



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## మాదాపూర్ డివిజన్ నూతన కాంగ్రెస్ కమిటీ లను త్వరలో వేస్తాం:డివిజన్ ప్రెసిడెంట్ నగేష్ నాయక్



పజా స్వేచ్ఛ జనవరి 16 శేరి లింగంపల్లి ప్రతినిధి (అశోక్ )

పాత కాంగ్రెస్ పార్టీ కమిటీలు రద్దు అయిన కారణంగా నూతనంగా పార్టీ కమిటీ లు వేసే పనిలో నిమగ్నం అయ్యింది కాంగ్రెస్ పార్టీ పటిష్టతకి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పని చేసి క్రియాశీలక పాత్ర పోషించే వారిని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా నియామకం చేస్తామని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి. నగేష్ నాయక్ పత్రిక ముఖంగా తెలియజేశారు. రాబోయే బల్దియా ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ క్యాడర్ సమన్వయం తో పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియ జేశారు.

## అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి



పెద్దమందడి. పజా స్వేచ్ఛ16. ప్రతినిధి. వనపర్తి.

పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ వీవర్స్ కాలనీలో అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య లోపానికి ప్రధాన కారణమయ్యే డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు వెల్దురు గ్రామ వీవర్స్ కాలనీలో జిల్లా పరిషత్ నిధులనుంచి 7లక్షలు ఖర్చు చేసి అండర్ డ్రైనేజి నిర్మాణం చేపట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పనులను నాణ్యవంతంగా వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో, వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు కె.రామకృష్ణారెడ్డి, వెల్టూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అర్. జగదీశ్వర్ రెడ్డి, గ్రామ ప్రస్తుత (మాజీ) సర్పంచ్ అర్.శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, ఆర్. పెద్ద శ్రీనివాస్ రెడ్డి, డిఎస్.మహేష్, టైలర్ రవి, మాజీ ఎంపీటీసీలు సి. వెంకటయ్య, దామోదర్ రెడ్డి, చాపల సత్యరెడ్డి, ఎన్. శివశంకర్, మాజీ సర్పంచ్ లు, గట్టు యాదవ్, తిరుపతి రెడ్డి, కుర్వ బాల్ చంద్రయ్య, బోయిని రమేష్, చింతకాయల వెంకటేష్, వెంకటేశ్వర్ రెడ్డి, తసిల్దార్ ఎన్. సరస్వతి, ఎంపీఓ పుష్ప, పంచాయతీరాజ్ ఏఈ, గ్రామ సెక్రెటరీ వెంకటస్వామి, టిఎంఆర్ నాయకులు, ఉప్పరి రామచంద్రయ్య, పట్నం సత్తన్న, వడ్డే శేఖర్, డి.వివేక్ సాగర్, డీలర్ శ్రీనివాసులు, కరుణాకర్ రెడ్డి, అమ్మపల్లె బాలు, డి.శేఖర్, డి.రవి సాగర్, ఎం.కృష్ణ, చందు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి మేధావుల సదస్సును విజయవంతం చేయండి

**-మేడ్చల్ జిల్లా బిసి ఐక్యవేదిక అధ్యక్షులు మజ్జిగ బలరామ్**



పజా స్వేచ్ఛ జనవరి 16 మేడిపల్లి

జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా శుక్రవారం కాచిగూడ అభినందన హొటల్ గ్రాండ్ లో నిర్వహించే బిసి మేధావుల సదస్సులో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా బిసి ఐక్యవేదిక అధ్యక్షులు మజ్జిగ బలరామ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సమగ్ర కులగణన సర్వేను వంద శాతం పూర్తి చేయాలని,బిసి రిజర్వేషన్ 42 శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని,స్థానిక సంస్థల బి సి రిజర్వేషన్ పై అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి అఖిలపక్షంతో వెళ్లాలని, దేశంలో జరిగే జనగణనలో బి సి కులగణన చేర్చాలని, బిసి రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తూనే రాజకీయ అధికారమే లక్ష్యంగా విస్తరింపజేయాలనే అజెండా అంశాలను ఈ సదస్సులో చర్చించి విశ్లేషించి తగిన తీర్మానం చేయడం జరుగుతుంది కావున మేధావువులు తమ విలువైన సూచనలు సలహాలను చెప్పి బి సి సమాజాన్ని ముందుకు నడిపించాలని కోరారు.జాతీయ బిసి సంక్షేమం సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం సభ అధ్యక్షులుగా జరిగే ఈ సమావేశంలో బీసీ జాతీయ సంఘం అధ్యక్షులు, ఎం పి ఆర్ కృష్ణయ్య మరియు వివిధ రంగాల చెందిన ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

# కేసముద్రం లో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయి పట్టివేత...

**-వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య..**

పజా స్వేచ్ఛ ఎల్బీనగర్

ఈ రోజు ఉదయం కేసముద్రం ఎస్ఐ మురళీదర్ తన సిబ్బందితో కోరుకొండపల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా, అనుమానాస్పదంగా ఒక తెల్లని ఎర్టిగా ( TS07UP 0754)కారులో పఠాన్ అస్లాం ఖాన్ S/o అశ్రఫ్ ఖాన్ 28 yr ,ముస్లిం,ఆటో డ్రైవర్ r/o నూజివీడు,వెదుల ప్రదీప్ కుమార్ తండ్రి,శ్రీనివాస మూర్తి,32 yr , బ్రాహ్మణ,క్యాబ్ డ్రైవర్ R/o చల్లపల్లి,వైజాగ్ అను వారు అక్రమంగా వైజాగ్ దగ్గర గల సీలేరు నుండి ఎండు గంజాయిని వాహనంలో తీసుకు వస్తూ పట్టుబడ్డారు.వారిని అదుపులోకి తీసుకొని 5 కిలోల గంజాయిని ( విలువ రూ. 125000 /-)



కారును,రెండు మొబైల్ ఫోన్ లను సీజ్ చేయడం జరిగింది.వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ..కేసు విషయంలో మహబూబాబాద్ రూరల్ సిఐ పి సర్వయ్య,కేసముద్రం ఎస్ఐ మురళీధర్,సిబ్బంది రాజు, రామకృష్ణ,మహేందర్,వెంకన్న,మధు లను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అభినందించారు.

## బిజినెస్

# రెండు నెలల గరిష్టానికి బంగారం ధర.. రూ.94 వేలకు కిలో వెండి.

ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కావడం, జ్యువెల్లర్లు, రిటైలర్ల నుంచి డిమాండ్ పెరగడంతో గురువారం బంగారం, వెండి ధరలు ధగధగమెరుస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో గురువారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.500 వృద్ధితో రూ.81,300లకు చేరుకున్నది. బుధవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం పది గ్రాముల ధర రూ.80,800 వద్ద ముగిసింది. ఆభరణాలను తయారు చేసేందుకు వినియోగించే 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర సైతం రూ.500 పెరిగి రూ.80,900 వద్ద స్థిర పడింది. బుధవారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.80,400 వద్ద ముగిసింది. మరోవైపు గురువారం కిలో వెండి ధర రూ.2,300 వృద్ధితో రూ.94,000లకు చేరుకుంది. బుధవారం కిలో వెండి ధర రూ.91,700 వద్ద నిలిచింది.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గురువారం గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ (బంగారం తులం ధర) రూ.297



(0.38 శాతం), పెరిగి 79,007లకు చేరుకుంది. ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కావడంతో ఎంసీఎక్స్‌లో బంగారం తులం ధర రూ.79వేల ఎగువన ట్రేడ్ అవుతున్నదని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతీన్ త్రివేది తెలిపారు. ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్ మీద రూపాయి మారకం విలువ 16 పైసలు పతనమై రూ.86.56లకు పడిపోయింది. క్రూడాయిల్ ధరలు పెరిగిపోవడంతోపాటు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడులు ఉపసంహరించడంతో రూపాయి విలువ పతనమైంది. మరోవైపు, కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.654 (0.7 శాతం) వృద్ధితో రూ.93,510 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 19.70 డాలర్లు వృద్ధి చెంది 2,737.50 డాలర్లకు చేరుకుంది. అంచనాలకు అనుగుణంగానే డిసెంబర్ అమెరికా రిటైల్ ద్రవ్యోల్బణం వస్తుందన్న అంచనాల మధ్య బంగారానికి అదనపు మద్దతు లభించిందని జతిన్ త్రివేది తెలిపారు. అమెరికా రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గిస్తుందని భావిస్తున్నారు. ఇక మరోవైపు, ఆసియా మార్కెట్ ట్రేడింగ్ టైంలో అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం ధర 1.28 శాతం వృద్ధి చెంది 31.94 డాలర్లు పలికింది.

## క్యూ3లో అదరగొట్టిన ఇన్ఫోసిస్.. నికర లాభాల్లో 11.5శాతం వృద్ధి..!




దేశీయ ఐటీ సర్వీసుల దిగ్గజం ఇన్ఫోసిస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికంలో అదరగొట్టింది. 2023-24తో పోలిస్తే 2024-25 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో 11.46శాతం నికర లాభాలు పెంచుకున్నది. ఈ ఏడాది తృతీయ త్రైమాసికంలో రూ.6,806 కోట్ల కన్సాలిడెటేడ్ నికర లాభం గడించింది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో రూ.6,106 కోట్ల నికర లాభం మాత్రమే గడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూలై -సెప్టెంబర్ త్రైమాసికంలో నికర లాభం రూ.6,506కోట్ల నుంచి 4.6 శాతం పెంచుకున్నది.2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా ఆదాయం 7.58 శాతం పెంచుకుని రూ.38,821 కోట్ల నుంచి రూ.41,764 కోట్లకు చేరుకున్నట్లు ఇన్ఫోసిస్ గురువారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికంలో రూ.40,986 కోట్లతో పోలిస్తే, రెవెన్యూలో 1.9శాతం మోస్తరు వృద్ధి సాధించింది. నిర్వహణ లాభాల్లో 21.3 శాతం వృద్ధిరేటును ఇన్ఫోసిస్ నమోదు చేసింది. క్లయింట్లకు దగ్గర కావడంపై కేంద్రీకరించామని ఇన్ఫోసిస్ సీఈఓ కం మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ పరేఖ్ తెలిపారు. వైవిధ్యభరితమైన డిజిటల్ ఆఫరింగ్స్‌తో విజయం సాధించగలమని చెప్పడానికి తమ ఆర్థిక ఫలితాలే నిదర్శనం అని చెప్పారు. సీజనల్‌గా బలహీన వాతావరణంలోనూ నిర్వహణలోనూ, లాభాల్లోనూ వృద్ధి సాధించామన్నారు. జనరేటివ్ ఏఐతోపాటు ఏఐ సామర్థ్యం పెంచుకోవడంపై దృష్టి సారించామన్నారు. డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీలో కొత్తగా 5,591 మంది ఉద్యోగులు చేరారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,23,379 మందికి చేరుకున్నది.

## నష్టాల్లో రూపాయి.. మళ్లీ 21 పైసలు క్షీణత

### 86.61కి మారకం విలువ

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మళ్లీ క్షీణించింది. రికార్డు స్థాయిల నుంచి కోలుకున్నట్టే కనిపించినా.. గురువారం నష్టాలకే పరిమితమైంది. 21 పైసలు పడిపోయి 86.61కి చేరింది. అంతకుముందు రెండు రోజులు 30 పైసలు పెరిగిన విషయం తెలిసిందే.ఇక సోమవారం ఒక్కరోజే 66 పైసలు పతనమై మునుపెన్నడూ లేనివిధంగా 86.70గా నమోదైన సంగతి విదితమే. కాగా, దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడం, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఎగబాకడం, విదేశీ పెట్టుబడులు దేశీయ మార్కెట్ల నుంచి తరలిపోతుండటం వంటివి రూపాయిని కూలదోశాయి.



## టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా సిద్ధంగా ఉన్నా

### ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ కెవిన్ పీటర్సన్



ఆస్ట్రేలియా టూర్‌లో ఘోర పరాజయం తర్వాత టీమిండియాలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుత కోచింగ్ సెటప్‌పై బీసీసీఐ సంతోషంగా లేదనే వార్తలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు, టీమ్ ఇండియాకు ఇద్దరు అసిస్టెంట్ కోచ్‌లు కూడా ఉన్నారు. వీరి పనితో బీసీసీఐ సంతృప్తి చెందలేదు. అందుకే ఇప్పుడు బ్యాటింగ్ కోచ్ కోసం వెతుకుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బ్యాటింగ్ కోచ్ బాధ్యత ఎవరు తీసుకుంటారనేది ప్రశ్నగా మారింది. అయితే, ఈ పాత్రను పోషించేందుకు ఇంగ్లండ్ మాజీ బ్యాట్స్‌మెన్ కెవిన్ పీటర్సన్ సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాడు. టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా తాను అందుబాటులో ఉన్నానని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ తెలిపాడు. కెవిన్ పీటర్సన్ తన సంచలన ప్రకటనలకు ప్రసిద్ధి చెందాడు. %ఠ% లో చాలా చురుకుగా ఉంటాడు. టీమిండియా బ్యాటింగ్ కోచ్‌ని నియమించుకోబోతోందని సోషల్ మీడియాలో వార్తలు వ్యాపించాయి. ఈ మాజీ బ్యాట్స్‌మెన్ తాను అందుబాటులో ఉన్నానంటూ రాసుకొచ్చాడు. పీటర్సన్ చేసిన ఈ ప్రకటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కెవిన్ పీటర్సన్ దక్షిణాఫ్రికాలో జన్మించాడు. అయితే, అతను ఇంగ్లాండ్ తరపున 104 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 47 కంటే ఎక్కువ సగటుతో 8181 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి 23 సెంచరీలు, 55 హాఫ్ సెంచరీలు వచ్చాయి. ఇది కాకుండా, పీటర్సన్ ఇంగ్లాండ్ తరపున 136 ODI మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 40 కంటే ఎక్కువ సగటుతో 4440 పరుగులు చేశాడు. పీటర్సన్ అంతర్జాతీయ వన్డేల్లో 9 సెంచరీలు సాధించాడు. పీటర్సన్ 37.93 సగటుతో 1176 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 141 కంటే ఎక్కువ. పీటర్సన్ మూడు ఫార్మాట్లలో అద్భుతమైన బ్యాట్స్‌మెన్ అని స్పష్టంగా చెప్పవచ్చు. ఇది కాకుండా, పీటర్సన్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 49.76 సగటుతో 16522 పరుగులు చేశాడు. ఇందులో 50 సెంచరీలు ఉన్నాయి. లిస్ట్ ఏలో అతని పేరు మీద 15 సెంచరీలు ఉన్నాయి. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పీటర్సన్ అత్యుత్తమ స్కోరు 355 పరుగులు. కెవిన్ పీటర్సన్ గొప్పదనం ఏమిటంటే, అతను పేస్, స్పిన్ బౌలర్లకు వ్యతిరేకంగా చాలా విజయవంతమయ్యాడు. స్పిన్నర్లను ఆడే టెక్నిక్ రాహుల్ ద్రవిడ్ స్వయంగా నేర్పించాడు. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత, ఇంగ్లండ్ టూర్‌లో టీమిండియా ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆడాల్సి ఉంది. ఇందులో పీటర్సన్ కీలక పాత్ర పోషించగలడు. ఇంగ్లండ్‌లో చాలా కాలం గడిపిన అతను అక్కడి వాతావరణం, పిచ్ స్వభావం, బౌలర్ల మైండ్‌సెట్‌ని అర్థం చేసుకున్నాడు. సహజంగానే, విరాట్ కోహ్లీ వంటి బ్యాట్స్‌మెన్‌లకు పీటర్సన్ సహాయం చేయగలడు.

## ఫామ్‌లోకి వచ్చేందుకు డొమెస్టిక్ క్రికెట్ బెస్ట్

### యువరాజ్ సింగ్

ఫామ్‌లో లేని ఆటగాళ్లు ఏ ఎత్తులో ఉన్నా.. దేశవాళీ క్రికెట్ ఆడాలని భారత మాజీ బ్యాట్స్‌మెన్ యువరాజ్ సింగ్ సూచించాడు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టుల్లో టీమిండియా ఘోర పరాజయం పాలైంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ పేలవమైన ఆటతీరుతో విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఇద్దరి ఆటగాళ్లను దేశవాళీ క్రికెట్ ఆడాలని పలువురు మాజీలు సూచించారు. ఈ క్రమంలోనే యువరాజ్ సింగ్ ఫామ్ లేక ఇబ్బందిపడుతుంటే, సమయం ఉంటే ఖచ్చితంగా దేశవాళీ క్రికెట్ ఆడాలని తాను భావించానని సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ప్రారంభ కార్యక్రమంలో పేర్కొన్నాడు.







## స్పోర్ట్స్

### టీమిండియా ఆటగాళ్లకు బీసీసీఐ షాక్..! మళ్లీ అమలులోకి యో యో టెస్ట్..?



టీమిండియా వరుస సిరీస్‌లలో ఓటమి చవిచూసింది. మరీ ముఖ్యంగా హెడ్‌కోచ్‌గా గంభీర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారత క్రికెట్ జట్టు ప్రదర్శన ఏమాత్రం బాగా లేదు. ఆటగాళ్ల పేలవమైన ఫామ్ కారణంగా వరుస సిరీస్‌లలో పరాజయం పాలైంది. ఈ క్రమంలో బీసీసీఐ కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా కొనసాగిన సమయంలో అమలులో ఉన్న పాత ఫిట్‌నెస్ టెస్ట్ రూల్స్‌ను తిరిగి ప్రవేశపెట్టేందుకు బీసీసీఐ ప్లాన్ చేస్తుందని సమాచారం. అయితే, ఆటగాళ్లపై పనిభారం, ప్రయాణాన్ని పరిగణలోకి తీసుకొని బోర్డు గతంలో అమలులో ఉన్న యో-యె ఫిట్‌నెస్ టెస్ట్‌ను రద్దు చేసింది.ఈ తాజాగా ఈ విధానాన్ని మళ్లీ తీసుకురావాలని యోచిస్తున్నట్లుగా బీసీసీ వర్గాలు తెలిపాయి. కఠినమైన ఫిట్‌నెస్ టెస్ట్‌తో ఆటగాళ్లు ఇబ్బందులుపడుతున్నారనే కారణంతో యో యో టెస్ట్‌ను బీసీసీఐ పక్కన పెట్టింది. తాజాగా ఐదైనా సిరీస్ కోసం జట్టును ప్రకటించే సమయంలో తప్పనిసరిగా ఫిట్‌నెస్‌ను పరిశీలించేందుకు యో యో టెస్ట్ నిర్వహించాలని వైద్యబృందం నుంచి సూచించినట్లుగా సమాచారం. దాంతో బీసీసీఐ యో యో టెస్ట్‌ను తప్పనిసరి చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. క్రికెటర్లు బిజీ షెడ్యూల్‌తో ఇబ్బందులుపడుతున్న నేపథ్యంలో ఫెట్‌నెస్ టెస్ట్‌పై బీసీసీఐ ఉదాసీనంగా వ్యవహరిస్తూ వచ్చింది. తాజాగా ఆటగాళ్ల ఫామ్ లేమితో పాటు తరుచూ ఆటగాళ్లు గాయాలకు గురవుతుండడం ఇబ్బందికరంగా మారుతున్నది. ఈ క్రమంలో మళ్లీ బీసీసీఐ కఠినమైన యో యో టెస్ట్‌ను తిరిగి ప్రవేశపెట్టాలని భావిస్తున్నట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇటీవల వరుస సిరీస్‌లలో టీమిండియా ఓటమిపాలైన నేపథ్యంలో బీసీసీఐ తప్పనిసరిగా ఆటగాళ్లు అందరూ దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేక పరిస్థితుల్లో అనుమతి తీసుకున్న ఆటగాళ్లు తప్ప.. మిగతా వారంతా తప్పనిసరిగా దేశవాళీలో ఆడాల్సిందే. మరో వైపు జట్టు పని విధానంలో బీసీసీఐ పలు మార్పులు చేయబోతున్నట్లు తెలుస్తున్నది.




# ‘బ్రహ్మా ఆనందం’ టీజర్ రిలీజ్

టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ‘బ్రహ్మా ఆనందం’. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తే.. రాజా గౌతమ్, బ్రహ్మానందం తాత మనవడిగా కనిపించబోతున్నట్లు అర్థమవుతుంది. దరిద్రంను పర్స్‌లో పెట్టుకుని బ్రతుకుతున్న రాజా గౌతమ్‌కి అతడి లైఫ్‌లో తాతా వచ్చిన అనంతరం జరిగిన కథేంటి అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. ఫుల్ హిలేరియస్‌గా ఉన్న ఈ టీజర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.





# అజిత్ ‘పట్టుదల’ ఫస్ట్‌లుక్ విడుదల

తమిళ అగ్ర నటుడు అజిత్ ప్రస్తుతం కార్ రేసింగ్ పోటీల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా దుబాయ్‌లో జరిగిన కార్ రేసింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి సత్తాచాటింది అజిత్ రేసింగ్ జట్టు. దీంతో నటుడిగానే కాకుండా రేసర్‌గా రాణించిన అజిత్‌పై ప్రశంసలు కురిపించారు ప్రముఖులు. ఇదిలావుంటే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘విడాముయర్చి’ . ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాను తెలుగులో పట్టుదల పేరుతో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. మరోవైపు ఈ సినిమా ట్రైలర్‌ని నేడు 6.40 నిమిషాలకు జెమిని టీవీ వేదికగా లాంఛ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఎంత వాడు గాని తర్వాత అజిత్– త్రిష కాంబినేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి.

# ఛార్మింగ్ లుక్‌లో ప్రభాస్

అగ్ర హీరో ప్రభాస్ ఈ ఏడాది వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం ‘ది రాజా సాబ్’ చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ ఛార్మింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని హారర్ కామెడీ జోనర్ కావడంతో ఈ సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. ‘ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త రొమాంటిక్ అవతారంలో కనిపిస్తారు. వినోదంతో పాటు కావాల్సినంత యాక్షన్ హంగులుంటాయి. అభిమానులకు ఓ పండగలా దర్శకుడు మారుతి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు’ అని చిత్ర బృందం పేర్కొంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, రచన–దర్శకత్వం: మారుతి.



# మిగిలిన వారు సేఫ్‌గా ఉన్నారు - కరీనాకపూర్



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో నటుడి ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో సైఫ్‌కు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనపై సైఫ్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ టీమ్ స్పందించింది. ‘నిన్న రాత్రి సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ ఖాన్ నివాసంలో చోరీకి యత్నం జరిగింది. ఓ దుండగుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్ చేతికి గాయం అయ్యింది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబంలోని మిగిలినవారు అంతా సేఫ్‌గానే ఉన్నారు’ అని పేర్కొంది. ఈ మేరకు స్టేట్‌మెంట్ విడుదల చేసింది. సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన ముంబై క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పరారైన దొంగ కోసం గాలిస్తున్నారు.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి ఎంతగానో కలిసివేసింది : చిరంజీవి

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దుండుగుడు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన గుర్తుతెలియని వ్యక్తి.. సైఫ్‌ను కత్తితో పొడిచాడు. దీంతో ఆయకు ఆరోచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం లీలావతి దవాఖానలో చికిత్స పొందుతున్నారు. దీనిపై సినీ నటులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి తనను ఎంతగానో కలచివేసిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.



Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492